05ATP27_05ATP27.qxd 05-06-2023 PM 11:18 Page 1



# ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరిగేనా...!
# ఫెవికాల్ వీరులు మారేరా...!

**- ఓ ఫెవికాల్... ఓ గోడకేసిన బంతి... ఓ ఉండమార్పిడి... విధుల లీలలు - వారి వారి విధుల రికార్డులే నిదర్శనాలు.. ఆయా బదిలీలలో నామమాత్రపు చర్యల తీరు - చోద్యం తీరులో అధికార యంత్రాంగం...? ప్రభుత్వ చట్ట నిభంధనలకు ఓ సవాల్...?**

**గుంతకల్లు, జూన్ 05 ప్రభాతవార్త**

గతం నుండి ప్రస్తుతం వరకు యేళ్లతరబడి ప్రభుత్వాలు ,పాలకులు మారుతున్నా ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు మాత్రం ఫెవికాల్ వీరులుగా అదే కార్యాలయాలలో పనిచేస్తున్నారు. ఆయా కార్యాలయాలలో పలువురు ఉద్యోగులు కుర్చీలకు ఓ " ఫెవికాల్ " అతుకులోను, కొందరు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇతర ప్రాంతాలకు బదిలీ కావడం కొద్ది మాసాలకే మరోమారుగా అదే కార్యాలయంలో విధుల నిర్వహణ " గోడకు వేసిన బంతిలా " తిరిగొస్తున్నారు. ఇంకొందరు ఇక్కడ నుండి అక్కడికి, అక్కడి నుండి ఇక్కడికి " వారి విధుల నిర్వహణకు ఓ " ఉండమార్పిడి " విధానంగా ప్రభుత్వ చట్టాలలోని అనివార్య కారణాల లొసుగులతోను, ఆయా ఉద్యోగుల బదిలీ అన్న నిర్వచనం నామమాత్రమేనన్న తీరులో ఆయా ప్రజాప్రతినిధుల అండదండలతో మరోమారుగా అదే కార్యాలయాలలో దర్శనమిస్తున్న తీరు హాస్యాస్పదంగా ఉందంటూ స్థానికంగా పలువురు పేర్కొంటున్నారు. ఇటువంటి పరిణామాల నేపథ్యంలో ఈసారైనా ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా జరిగేనా.. ఫెవికాల్ వీరులు మారేరా..అంటూ స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. విధుల నిర్వహణలో భాగంగా పలువురు గతంలో స్థానికంగా విధులను నిర్వహించి ఇతర ప్రాంతాల కార్యాలయాలకు ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశాల మేరకు బదిలీపై వెళ్లగా ప్రస్తుతం నాట(రాజ)కీయ పరిణామాలుగా ఆయా శ్రేణుల అండదండలతో తమకు అనుకూలం చేసుకుని మరోమారుగా బదిలీల ఉత్తర్వులను చేతబూని వస్తున్న తీరు పట్ల స్థానికంగా పలు విమర్శలకు తావిస్తుండటం గమనార్హం. గుంతకల్లులోని ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రస్తుతం పలువురి ఉద్యోగుల బదిలీలు ఉండటం శోచనీయమంటూ స్థానికంగా విమర్శలు లేకపోలేదు. అందుకు తార్కాణంగా స్థానిక రాజకీయశ్రేణుల మెప్పులతో గతంలో యేళ్ల తరబడి గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలో ఫెవికాల్ అతుకులో మున్సిపల్ ఇంజనీర్‌గా విధులను నిర్వహించిన సదరు ఉద్యోగి మరోమారుగా అదే కార్యాలయపు కుర్చీపై దర్శనమిచ్చేందుకు బదిలీపై రానున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఆయన విధినిర్వహణ భాధ్యతలలో అవినీతికి మారుపేరుగా తన తనయుడిని ఓ కాంట్రాక్ట్ ఉద్యోగిగా ప్రభుత్వ రికార్డుల నమోదులో ఉండటమే కాని విధుల నిర్వహణలో ఇంటికే పరిమితమై ప్రభుత్వ రికార్డుల పరంగా వేతనం మాత్రం అతని ఇంటికే చేర్చుతున్న వైనంలో ఆయన అధికార విధుల నిజాయితీ ఏపాటిగా ఉందో గుర్తించాల్సి ఉంది. అలాగే స్థానిక కార్యాలయంలో ఓ టెండర్ విషయంలో సీల్డ్ టెండర్లను ఓ గది (చీకటిగది)లో తలుపులు మూసుకుని ఆయా కవర్లలోని టెండర్ల దాఖలాలను గుర్తించేదకుకు గాను అక్రమంగా అవినీతిమయంగా ఆయా కవర్ల సీల్డులను తొలగిస్తూ తనిఖీలు చేస్తున్న తీరులో నాడు పట్టుబడిన వైనం లేకపోలేదని స్థానికంగా ఆయన విధుల నిర్వహణలో అవినీతి అక్రమాలపై పలు వాస్తవాలను గుర్తించాల్సిన ఆవశ్యకత ప్రస్తుత ప్రభుత్వంకు ఎంతైనా ఉంది. సీల్డ్ టెండర్ల లోగుట్టు భాగోతంలోని ఈ రాజకార్యంలో భాగంగా ప్రస్తుత మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త నాడు మున్సిపల్ చైర్మెన్ కావడం విశేషం. అలాగే టౌన్ ప్లానింగ్ శాఖలో ఒకరు ఫెవికాల్ వీరుడుగా దర్శనమిస్తున్న తీరు లేకపోలేదు. కాగా సదరు ఉద్యోగి తన తండ్రికి బదులుగా కాంట్రాక్ట్ (ఒప్పంద) కార్మికుడిగా కార్యాలయంలో చేరికతో అధికారుల మన్ననలతో అంచెలంచెలుగా ఎదుగుతూ గత కొంత కాలం క్రితం పర్మినెంట్ ఉద్యోగిగా పదోన్నతి పొంది యేళ్లతరబడి కార్యాలయంలో విధుల నిర్వహణ సాగిస్తూ పట్టణంలోని ఆయా ప్రాంతాలలో ప్రభుత్వంకు సంబందించిన రోడ్ల స్థలాలను సైతం ఆక్రమణలు సాగిస్తున్న వారి పట్ల మమకారంగా అవినీతి అక్రమాలతో చాణుక్యుని నీతి వ్యవహారంతో ధనార్జనలో అగ్రగణ్యుడుగా ప్రస్తుతం కార్యాలయంలో ప్రీతిపాత్రుడుగాను, ఓ ఫెవికాల్ వీరుడు అన్న నామధేయం సార్థకతకు అర్హుడుగా పట్టణంలో ప్రతీతి పట్ల ఇప్పటికైనా ఉన్నతాధికారులు గుర్తించి తమ చిత్తశుద్ధి ఏ పాటిదో నిరూపించుకోవాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈక్రమంలోనే స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఉద్యోగులు ఇదే తీరులో కుర్చీలకు పలువురు ఫెవికాల్ అతుకులోను, గోడకు వేసిన బంతి తీరులోను, ఉండమార్పిడి విధానంలో ఉండటంను ప్రభుత్వం గుర్తించాల్సి ఉంది. అందుకు వారి వారి విధుల రికార్డుల నమోదు నిదర్శనం. ఇలాంటి వారి పట్ల ఆయా శాఖల ఉన్నతాధికారులు తమ విధినిర్వహణ భాధ్యతలలో వారి రికార్డుల పరిశీలింపులో అలసత్వం వహించడమేనని, ఆయా శాఖల పట్ల కొత్త వారికి అవకాశం ఇవ్వాల్సిన ఆవశ్యకత పట్ల దృష్టిసారించాల్సి ఉంది. వారి నుండి ప్రభుత్వ పథకాల లబ్దిదారులుగా ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరుతుందో గుర్తించి వారి గతం పట్ల ఆయా ఉద్యోగుల విధుల నిర్వహణ భాధ్యతల సమర ్ధతను పరిశీలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ కార్యాలయాలలో అధికారుల బదిలీలు సర్వసాధారణం....

- ప్రభుత్వంకు బాసటగా ఆయా అధికారుల తమ విధులలో కార్యధీక్ష పట్టుదల అమోఘం...
- ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవానిలు




**మున్సిపల్ అధికారుల బదిలీలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి తదితరులు, మున్సిపల్ కమీషనర్ బండిశేషన్నను గజమాలతో సత్కరిస్తున్న మున్సిపల్ కార్యాలయం అధికారులు,సిబ్బంది**

**గుంతకల్లు, జూన్ 05 ప్రభాతవార్త**

ప్రభుత్వ కార్యాలయాలలో ఆయా శాఖల ఉద్యోగుల బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ ఆయా అధికారుల ఉద్యోగ విధుల నిర్వహణలో కార్యధీక్ష పట్టుదల అనిర్వచనీయమన్న సార్థకతను గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలో ప్రస్తుతం బదిలీపై వెళుతున్న ఆయా శాఖల ఉద్యోగులు తమ విధులలో రాష్ట్ర ప్రభుత్వంకు తమవంతు సహకారంగా మంచి పేరును తీసుకువచ్చారని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని తదితర పాలకులతో పాటు ఆయా శాఖల అధికారులు కితాబునిచ్చారు. సోమవారం గుంతకల్లు పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళుతున్న 7మంది అధికారుల బృందంకు ఆత్మీయతను చాటుతూ ఘనంగా వీడ్కోలు సభ సమావేశం జరిగింది. సదరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆలశ్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చైర్‌పర్సన్ వేర్వేరుగా మాట్లాడుతూ కార్యాలయాలలో విధుల నిర్వహణలో ఉద్యోగుల బదిలీలు సర్వసాధారణమైనప్పటికీ ఆయా శాఖలలో అధికారులుగా ఉద్యోగ విధినిర్వహణలో అటు ప్రభుత్వంకు, ఇటు ప్రజలకు వారధులుగా ప్రజా సంక్షేమ పథకాలను వారి సేవల ద్వారా అందించే క్రమంలో సమయపాలనను పాటిస్తూ విధులలో కార్యధీక్ష పట్ల చిత్తశుద్ధి ప్రదర్శనగా పట్టుదలతో ప్రభుత్వంకు బాసటగా నిలవడంలో సదరు కార్యాలయ అధికారులు,సిబ్బంది చేసిన కృషి అభినందనీయంగా ఉందన్నారు. ప్రధానంగా మున్సిపల్ కమీషనర్‌గా బండి శేషన్న తనదైనశైలిలో విధుల నిర్వహణ భేషుగా ఉందని, అలాగే వివిద శాఖల నుండి ప్రస్తుతం బదిలీలో వెళ్తున్న ఇతర అధికారులు తమదైనశైలిలో ఉద్యోగ విధినిర్వహణ భాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతోనే గుంతకల్లు పట్టణ అభివృద్ధిలో వారి భాగస్వామ్యం చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. కాగా ఇటీవల కరోనా విపత్తులో మున్సిపల్ శాఖ అధికారులుగా అంకితభావంతో పాలనా దక్షతగా అందించిన సేవలు అమోఘమని, ప్రజలకు తమవంతుగా పట్టుదలతో చేయూతగా నిలిచి కార్యధీక్షలో సఫలీకృతమైన తీరు మరింత అభినందనీయమన్నారు. ఇదే తీరులో వారి వారి బదిలీలపై వెళ్తున్న ఆయా కార్యాలయాలలో వారి విధులు మరింత భేషుగ్గా నిర్వహించి ఉన్నత పదవులను పొందాలని కోరుతున్నామన్నారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా గజమాలతో మున్సిపల్ కమీషనర్ బండిశేషన్న,సతీమణి లలిత దంపతులను మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సంయుక్తగా సత్కరించారు. ఈక్రమంలోనే ప్రస్తుతం బదిలీపై వెళ్తున్న సహాయ కమీషనర్ షేక్‌మాలిక్‌ను, టౌన్‌ప్లానింగ్ ఎసిపి కె.ఎం.డి. ఇషాక్‌ను, సహాయఇంజనీర్లు ఎస్.షబానా, ఎం.శిరీ షాలను,కమునిటీహాల్స్ నిర్వహణ అధికారిణి పి.సుశీలతో పాటు స్వచ్ఛంద పదవీ విరమణ గావిస్తున్న జూనియర్ అసిస్టెంట్ జనార్ధన్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎన్.రామలింగప్ప, పలువురు వైకాపా కౌన్సిలర్లుతో పాటు పార్టీ శ్రేణులు, మెప్మా సిబ్బంది, సచివాలయాల అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మంత్రి నాగేంద్ర సమక్షంలో మేయర్, ఉప మేయర్‌ల అధికార బాధ్యతల స్వీకరణ



**బళ్లారి మేయర్‌గా అధికార బాధ్యతలు స్వీకరించిన త్రివేణికి శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి నాగేంద్ర**

**బళ్లారి, జూన్05, ప్రభాతవార్త ;**

బళ్లారి మహానగరపాలికె నూతన మేయర్‌గా 4వ వార్డు కార్పొరేటర్ డి.త్రివేణి, ఉప మేయర్‌గా 33వ వార్డు బి.జానకిలు ఎన్నిక కాగా, సోమవారంనాడు మంత్రి బి.నాగేంద్ర సమక్షంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కర్ణాటక సార్వత్రిక ఎన్నికలకు ముందు మేయర్, ఉప మేయర్ ఎన్నికలు జరిగాయి. అతి చిన్నవయస్సులోనే డి.త్రివేణి మేయర్‌గా, బి.జానకి ఉప మేయర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విధితమే. ఆ సమయంలో ఎన్నికల కోడ్ జారీలో ఉన్న నేపథ్యంలో అధికార బాధ్యతలు స్వీకరించేందుకు వీలు కాలేదు. ఎన్నికలు ముగిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం తెలిసిందే. బళ్లారి జిల్లాలోని ఐదు క్షేత్రాల్లో కాంగ్రెస్ అమోఘ విజయం సాధించడంతో పాటు బళ్లారి రూరల్ క్షేత్రం ఎమ్మెల్యే బి.నాగేంద్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రభుత్వంలో కేబినేట్ మంత్రిగా ప్రమాణం చేసి బళ్లారికి వచ్చారు. దీంతో ఆయన సమక్షంలో బళ్లారి మహానగరపాలికెకు మహిళలు ప్రథమ పౌరులుగా ఎన్నికైన మహిళలు సంతోషంగానే అధికార బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి బి.నాగేంద్ర పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులు కట్టబెట్టేందుకు రోస్టర్ సిస్టం ఉన్నందున ఒక సంవత్సరం వ్యవధికి గానూ మేయర్‌గా డి.త్రివేణి, ఉపమేయర్‌గా బి.జానకిలు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని, బళ్లారి జిల్లాలో ఐదు క్షేత్రాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్‌హుసేన్‌తో పాటు అందరూ కలిసిగట్టుగా భవ్యమైన బళ్లారి నిర్మాణానికి కట్టుబడి ఉండాలని చెప్పారు. బళ్లారి నగరంలో 24/7 తాగునీటి యోజనను మరికొన్ని రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపిన మంత్రి నాగేంద్ర, నగరంలో అంతర్జాతీయస్థాయిలో క్రీడా స్టేడియం నిర్మాణంతో పాటు విశాలమైన రోడ్లు, ఎత్తు అయిన వీధి లైట్లు, పార్కుల అభివృద్ధి, యూజీడీ వ్యవస్థను పున:నిర్మించి 40 యేళ్ల జనాభాకు తట్టుకునే విధంగా భూగర్భ డ్రెయినేజీని నిర్మిస్తామని చెప్పారు. అలాగే రింగు రోడ్డు, సుధా సర్కిల్‌లో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణం, వార్డుల్లో ప్రధాన సమస్యలుగా ఉన్న మౌలిక సౌలభ్యాలను సిద్ధం చేస్తామని చెప్పారు. నూతన మేయర్‌గా ఎన్నికైన డి.త్రివేణి మాట్లాడుతూ బళ్లారి మహానగరపాలికెలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నదని, తమ పార్టీకి చెందిన నాయకులే స్టాండింగ్‌కమిటీ సభ్యులుగా ఉన్నారని, కార్పొరేటర్లు అందరూ ఎక్కువగా తమ కాంగ్రెస్ పార్టీ వారే ఉన్నందున పాలికె మేయర్‌గా ఎమ్మెల్యే, మంత్రి మార్గదర్శకంతో తాను ఉత్తమరీతిలో కార్యం నిర్వహిస్తానని, బళ్లారి నగరాన్ని సంపూర్ణ స్వచ్ఛ సుందర నగరంగా చేయడంలో కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సయ్యద్‌నాసీర్‌హుసేన్, నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ అధ్యక్షుడు ఎం.డి.ఆసీఫ్, జి.శిల్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముండ్రగి నాగరాజ్, కమేళా సూరి, టి.పద్మ, శోభాకాళింగ, విష్ణుబోయపాటి, వెంకటేష్‌హెగడే, బసవరాజగౌడ, బి.ఎం.పాటిల్, కార్పొరేటర్లు మించు కుభేర, ముల్లంగి నందీష్, విక్కి, గాదెప్ప, కమిషనర్ రుద్రేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్‌మోర్చాచే ప్రతిఘటన

**బళ్లారి, జూన్05, ప్రభాతవార్త ;** మహిళా కుస్తీ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీకి చెందిన బ్రిజ్‌భూషణ్‌సింగ్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో వందలాది మంది రైతులు ఆయన దిష్టిబొమ్మను తగలబెట్టి నగరంలో ప్రతిఘటన చేపట్టారు. ఏఐకేకేఎంఎస్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఢిల్లీలో మహిళా రెజ్లర్‌లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని నిందితుడు బ్రిజ్‌భూషణ్‌సింగ్‌పై చర్యకు డిమాండ్ చేస్తూ పోరాటం ప్రారంభించి నెల రోజులు గడిచినా ఇప్పటివరకు నిందితుడిపై ఎటువంటి చర్య తీసుకోలేదని, దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇంకా మౌనం దాల్చడం చూస్తుంటే నిందితుడికి ప్రధాని ఎంత మద్దతునిస్తున్నారో ఆరోపించారు. నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయినా అతడిని ఇంతవరకు అరెస్టు చేయలేదని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన కేపీఆర్‌ఎస్ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు శివశంకర్ ఆరోపించారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తున్న బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మౌనం వహించిందని జనసామాన్యులకు దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐఎంఎస్‌ఎస్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఇటీవల నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించి ప్రజాప్రభుత్వపు తల్లిగా భారతదేశాన్ని కొనియాడారని, అదేరోజు పార్లమెంటు బయట పోరాటం జరుపుతున్న వారిని అరెస్టు చేసి వారి పోరాట హక్కును అణిచివేయడం ద్వారా ప్రజా ప్రభుత్వాన్ని నాశనం చేసే రీతిలో నడుచుకోవడం దేశం యావత్తు గమనించిందని చెప్పారు. మహిళా కుస్తీ క్రీడాకారులకు న్యాయం లభించని పక్షంలో ఈ పోరాటాన్ని దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంలో వివిధ రైతుసంఘం నాయకులు మాధవరెడ్డి, లేపాక్షి, గురల్లి రాజా, హనుమంతప్ప, గోవిందప్ప, జగదీష్, రామకృష్ణ, విజయలక్ష్మి, విద్యావతి, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే అతిసార నివారణ

- పక్షోత్సవాల పోస్టర్ల విడుదలలో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్



**అతిసార పక్షోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న ఆరోగ్య సిబ్బంది**

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో మరణాలకు ముఖ్య కారణం అతిసార వ్యాధేనని దాన్ని నివారించడానికి వ్యక్తిగత శుభ్రత పాటించడం అవసరం అని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో సోమవారం ఆయన సిబ్బందితో కలిసి ప్రభుత్వం ఈనెల 5వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన ఉధృత అతిసార నివారణ పక్షోత్సవాల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని ఐదేళ్లలోపు పిల్లలున్న ఇళ్లను సందర్శించి వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేసి వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అతిసారతో బాధపడే వారికి ఓఆర్‌ఎస్‌తోపాటు జింక్ మాత్రలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.ఎండి.షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, జీనతున్నిసా తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమేకాదు వాటిని సంరక్షించినపుడే ప్రయోజనం

- పిలుపునిచ్చిన గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప



**మొక్కలు నాటుతున్న డీఎస్పీ యు.నరసింగప్ప.**

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** మొక్కలు నాటి వదిలేయకుండా అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉరవకొండ పట్టణంలోని పోలీస్ మైదానంలో ఆయన యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ వివిధ సంఘాల ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ యు.నరసింగప్ప మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః అని పెద్దలు అన్నారని చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. చెట్లను విరివిగా పెంచడంవల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడి ప్రకృతి వైపరిత్యాలు తగ్గి సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలతో దేశం సుభీక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, సి.నాగేశ్వరరావు, గీతా ప్రచారక్ దివాకర్, హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేజీను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోండి

- తహశీల్దార్, ఎస్ఐలకు విన్నవించిన కాంగ్రెస్ నాయకులు



**తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం**

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ కరిబసవస్వామి జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల మైదానంలోగల 40 సంవత్సరాల క్రితం ప్రధాన మంత్రి హోదాలో ఇందిరాగాంధీ ఉరవకొండ పర్యటన సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడటానికి శాశ్వత ప్రాతిపదికన అధికారికంగా నిర్మించిన స్టేజీను కూల్చివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఇదివరకటి తరహాలో కట్టడాన్ని పునః నిర్మించాలని డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, అబ్బాస్ డిమాండ్‌చేశారు. ఈమేరకు సోమవారం వారు తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామిలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ తరువాత ప్రధానులెవ్వరూ ఉరవకొండకు రాలేదని ఆమెరాకసందర్భంగా నిర్మించిన కట్టడాన్ని ప్రజలందరూ చారిత్రాత్మక కట్టడంగా భావిస్తుండగా నాడు-నేడు పనుల కోసమని కళాశాల అధికారులు దాన్ని తొలగించడం దారుణమన్నారు. కూల్చివేసిన స్టేజీను పునః నిర్మించి బాధ్యులపై చర్యలు తీసుకోని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

# సమిష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ

- పట్టణంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ



**కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** సమిష్టి కృషితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహించి ఆవరణంలో మొక్కలు నాటిన అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ కాలుష్యంలేని వాతావరణాన్ని, మంచి ఆరోగ్యకర సమాజాన్ని భావి తరాలకు అందించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మొక్కలను నాటి సంరక్షించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకొనగమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎన్.ఎ.అల్తాఫ్, డా॥బి.వెంకటరాముడు, అధ్యాపకులు డా॥కె.హనుమంతరెడ్డి, డా॥పి.రమేష్, బి.ప్రశాంత్, కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం పంపిణీ



**మృతుల కుటుంబాలకు పరిహారం చెక్కును పంపిణీ చేస్తున్న మంత్రి బి.నాగేంద్ర**

**బళ్లారి, జూన్05, ప్రభాతవార్త ;** నగరంలోని కౌల్ బజార్ పరిధిలో బండి వాట్టిలో ఆకస్మిక విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కళాకారుడు పంపాపతి(70), ద్యావమ్మ(60)ల కుటుంబానికి రాష్ట్ర యువజనసేవలు, క్రీడాశాఖ, ఎస్టీవర్గాల సంక్షేమశాఖ మంత్రి బి.నాగేంద్ర సోమవారం సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంలో మృతులిద్దరికీ రూ.5 లక్షలు చొప్పున చెక్కులను కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఇదే సందర్భంలో ఏదైనా సమస్య ఉంటే తనకు తెలపాలని మంత్రి నాగేంద్ర వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంలో కార్పొరేటర్ ఆసీఫ్, నాయకులు ముండ్రగి నాగరాజ్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

# 15న తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా, వంటావార్పు

- శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ సభ్యులు
- తహశీల్దార్, డీఎస్పీలకు వినతిపత్రాలు అందజేత



**డీఎస్పీ యు.నరసింగప్ప కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం**

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** శ్రీ గాంధీ హరిజన హాస్టల్‌కు చెందిన భూమిని హెచ్.ఆర్, పాత అడంగల్ 1బి ప్రకారం వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయమని జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ 6 నెలల క్రితమే ఆదేశించినా నమోదు చేయకుండా తహశీల్దార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా ఈనెల 15వ తేదీన మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా, వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీ గాంధీ హరిజన హాస్టల్ కమిటీ తెలిపింది. సోమవారం కమిటీ సభ్యులు ఈమేరకు మండల తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్పకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మీనుగ గోపాల్, తలారి తిప్పేస్వామి, ఎర్రిస్వామి, కోనాపురం ఎర్రిస్వామి, రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ హరిజన హాస్టల్ రికార్డులు ఎలా ఉంటే అలాగే ఉంచాలని, ఖాతా నంబర్ 12గా ఉన్న ఈ అబ్దుల్ ఎవరో, రికార్డులు తారుమారు చేసిన రెవిన్యూ అధికారి ఎవరో వెల్లడించి వారిపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డు 8ఎలో వున్న సమాచారాన్ని వెంటనే బహిర్గతం చేయాలని, 5 సంవత్సరాల 5 నెలలుగా ఒకే సమస్యపై వందలాది సార్లు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసినా పరిష్కారంకాని స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయాలన్నారు. జూన్ 15 తేదీకు హరిజన హాస్టల్ ఏర్పడి 90 సంవత్సరాలు అవుతుందని అందుకే ఆ రోజు మహాధర్నా కార్యక్రమం చేపట్టామని ఆరోజు ఉదయం గట్టు వెంకటరమణప్ప విగ్రహానికి నివాళులర్పించి తహశీల్దార్ కార్యాలయం చేరుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి హరిజనులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రామాంజినేయులు, ఓబయ్య, లాలుప్రసాద్, రాజేష్, సురేష్, ఆనంద్, అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యత

- మొక్కలు నాటిన మాజి మంత్రి కాలవ

**గుమ్మగట్ట,జూన్ 5,ప్రభాతవార్త:** జీవరాసుల ప్రాణాదావుయు అందించే మొక్కలను పెంచడం వాటిని సంరక్షించడం పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరుణ దినోత్సవ సందర్బంగా మండల పరిధిలోని 75 వీరాపురం సమీప ంలో మొక్కలు నాటారు.ప్రాణవాయువును అందించే చెట్లను సంరక్షిస్తే మానవాలికి మనుగడ సాధ్యమన్నారు.విద్యార్థి దశ నుండే పర్యావరనంపై అంగాహన పిల్లలకు కల్పించాలని సూచించారు.టీడీపీ పాలనలో హరిత స్వర్గం పేరుతో రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా గతంలో అక్షలాది మొక్కలు నాటించామన్నారు.నుడు అమొక్కలు వృక్షాలుగా దర్శనిమిస్తున్నాయని ఆనందం వేక్తం చేసారు.రాయదుర్గం నుండి గుమ్మగట్ట వరకు రోడ్డుకు విరుంఐపులా ఏపుగా చెట్లు పేరిగి ఈ రహదారి అంతా కూడా శోభనిస్తుందన్నారు.ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు చెట్లు పెంపకం సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ హనుమంతరెడ్డి,సర్పంచ్ నాగరాజు,గోనభావి మిద్దింటి ధానవేంద్ర రంగస్వామి,కెపిదోడ్డి నాగరాజు,సత్తి,సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# మట్కా,జూదం ఆటలతో జీవితాలు నాశనం తథ్యం ... - డిఎస్‌పి యు.నరసింగప్ప

- 12మంది మట్కా నిర్వాహకులు అరెస్ట్... రూ.4,30,000ల నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లు స్వాధీనం.



**మట్కా నిర్వాహకుల అరెస్టను చూపుతున్న డిఎస్‌పి యు.నరసింగప్ప తదితర పోలీస్ బృందం.**

**గుంతకల్లు, జూన్ 05 ప్రభాతవార్త :** కుటుంబపోషణకు ధనార్జన లక్ష్యంగా శారీరక శ్రమతో ఆదాయం పెంచుకోవడం అటు ఆరోగ్యదాయకమని, ఇటు కుటుంబ గౌరవాలను పెంచుతుందన్న సత్యాన్ని గుర్తించాలని, అత్యాశ తో అడ్డదారులుగా మట్కా, జూదం వంటి మహమ్మారి ఆటలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకోవడం శ్రేయస్కరం కాదని గుంతకల్లు డిఎస్‌పి యు.నరసింగప్ప తనదైనశైలిలో ఉద్ఘాటించారు. సోమవారం సాయంత్రం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన గుంతకల్లు పట్టణంలోని పలు ప్రాంతాలలో మట్కా నిర్వహిస్తున్న 12మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.4,30,000ల నగదు,మట్కాచీటీలు,7 సెల్‌ఫోన్‌లు, పెన్నులను స్వాధీనంపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సాంకేతిక విజ్ఞానం ద్వారా ఆన్‌లైన్ సేవలతో మట్కా నిర్వహణ జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో తమ సిబ్బంది రెండు గ్రూపుల ఏర్పాటుతో మూకుమ్మడిగా ఏకకాలంలో వారి వారి నివాసాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈక్రమంలో పోర్టర్‌లైన్‌కు చెందిన గాడి మాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని రూ.50వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోగా, గంగానగర్‌కు చెందిన బోయ తిమ్మప్పను అదుపులోకి తీసుకుని రూ.50వేల నగదు స్వాధీనం, వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంనివాసి వడ్డేమురళీకృష్ణను అదుపులోకితీసుకుని రూ.15వేలు నగదు స్వాధీనం, ఉమామహేశ్వరనగర్ ప్రాంత వాసి హోతూరు పరశురాముడును అదుపులోకి తీసుకుని రూ.20వేలు నగదును స్వాధీనం చేసుకోగా, బెంచికొట్టాల నివాసి మాల దేవేంద్రను అదుపులోకి తీసుకుని రూ.10వేల నగదు, సత్యనారాయణపేట నివాసి షేక్ ఇజాజ్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకుని రూ.15వేల నగదు, అనంతపురము నగర నివాసి జోగి మల్లేష్‌ను అదుపులోకి తీసుకుని రూ.30వేలు నగదుతో పాటు 2 సెల్‌ఫోన్లు స్వాధీనం, తిలక్‌నగర్ వాసి జోగి తిరుమలేసు నుండి రూ.30వేల నగదుతో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే బిఎస్ఎస్ కాలనీ వాసి బోయ వీరేష్ నుండి రూ.80వేల నగదుతో పాటు సెల్‌ఫోన్, గుత్తి మండలం జక్కలచెరువు గ్రామ వాసి బడబల్ల నాగరాజు నుండి రూ.82వేల నగదుతో పాటు సెల్‌ఫోన్ స్వాధీన ం, కథలగేరి ప్రాంతవాసి గడ్డం శ్యామ్‌ప్రసాద్ నుండి రూ.21వేల నగదుతో పాటు సెల్‌ఫోన్ స్వాధీనం, పాతగుంతకల్లు కమ్మరకట్ట వీధి నివాసి వడ్డే పోతన్న నుండి రూ.27వేల నదదును స్వాధీనం చేసుకున్నామన్నారు. సదరు మట్కా నిర్వాహకులపై దాడుల నిర్వహణలో పట్టణ వన్‌టౌన్ సిఐ కె.రామసుబ్బయ్య, పట్టణ టూటౌన్ సిఐ పి.గణేష్‌ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలు పాల్గొనడం జరిగిందన్నారు. వారి దాడుల నిర్వహణలో వన్‌టౌన్ సిఐ బృందం పక్కా ప్రణాళికతో హనుమాన్ సర్కిల్ కూడలి వద్ద కాపు కాసి కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన రామచంద్ర అనే వ్యక్తికి అందించేందుకు సిద్ధంగా ఉన్న 8మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే టూటౌన్ సిఐ బృందం చేపట్టిన దాడుల నిర్వహణలో ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో మట్కా జూదం నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కా చీటీలను,నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. వారిరువురి బృందాలు పక్కా ప్రణాళికలతో దాడుల నిర్వహణతో లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని మట్కా నిర్వాహకులైన 12మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులను నమోదు చేశామన్నారు. పట్టణంలో జరుగుతున్న ఇలాంటి మట్కా, జూదం నిర్వహిస్తున్న వారి సమాచారంను తమ పోలీసులకు తెలియచేయాలని, మీ వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ధనార్జనే లక్ష్యంగా అత్యాశతో ఇలాంటి చెడు వ్యసనాలకు బానిసలై కుటుంబాలను బజారుపాలు చేయడం తగదన్న సత్యాన్ని ప్రజలు ప్రతి ఒక్కరూ గుర్తించాలని హితవు చెప్పారు.

## చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ఆర్డీటి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం**



దంపెట్ల సచివాలయంలో చెట్ల విశిష్టతను తెలియజేస్తున్న ఆర్డీ ప్రమీల

**బత్తలపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** కాలుష్యాల వలన రోజు, రోజుకు మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని, కాలుష్య నివారణకు విరివిగా చెట్లను నాటాలని ఆర్డీటి రీజనల్ డైరెక్టర్ ప్రమీల అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలలో చెట్లను నాటారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వాయుకాలుష్యం విపరీతంగా పెరిగిపోతోందని, దీని వలన ఓజోన్‌పొర దెబ్బతింటుందన్నారు. వాహనాల నుండి వచ్చే కాలుష్యమే కాకుండా ఫ్యాక్టరీలనుండి వచ్చే కాలుష్యం వలన మానవుని ఆయుష్షు తగ్గిపోతోందన్నారు. ఫ్యాక్టరీలు కట్టాలన్నా, భవనాలు కట్టాలన్నా, రోడ్లు వెడల్పు చేయాలన్నా చెట్లను నరికివేస్తున్నారన్నారు. నరికిన చెట్ల స్థానంలో మరో మొక్కను నాటితే బాగుంటుందని, కాని ఎవరూ అలా చేయడం లేదన్నారు. విపరీతమైన ప్లాస్టిక్ వాడడం కూడా చెట్లు పెరగకుండా పోతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ కవర్లు వాడకుంగా గుడ్డబ్యాగులు వాడితే మంచిదన్నారు. మొక్కలను తుంచడం కాదు పెంచడం ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ పిలుపునిచ్చారు. అంతకు ముందు ముష్టూరు, మాల్యవంతం, కోడేకండ్ల, దంపెట్ల, పత్యాపురం గ్రామాలలో 130మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కరుణాకరనాయుడు, ఏటిఎల్ రుక్మంగద, ఎస్టీఎల్‌లు వనజ, కావేరమ్మ, సిఓలు నాగరాజు, తిమ్మరాజు, వెంకటేషు, మహిళా మండలి సమాఖ్య లీడర్లు నాగలక్ష్మి, లలితమ్మ, కాశమ్మ, రాధ, జయలక్ష్మి, దంపెట్ల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బత్తలపల్లి ఈఓఆర్డీగా దివాకర్

**బత్తలపల్లి, జూన్ 5 ప్రభాతవార్త :** బత్తలపల్లి మండల ఈఓఆర్డీగా కే. దివాకర్‌న సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతులు చేపట్టారు. నల్లచెరువు మండల ఈఓఆర్డీగా విధులు నిర్వర్తిస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఈఓఆర్డీ విజయలక్ష్మి తాడిమర్రి మండలానికి బదిలీపై వెళ్లారన్నారు. ఈ సందర్బంగా కొత్త ఈఓఆర్డీగా బాధ్యతలు తీసుకున్న దివాకర్ మాట్లాడుతూ మండలంలోని పంచాయితీలలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తన వంతు సహాయం చేస్తానన్నాడు. అదేవిధంగా బత్తలపల్లి పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తోన్న ఉమాదేవి సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో రాప్తాడు నుండి ఈశ్వరయ్య బదిలీపై ఇక్కడికి వచ్చి విధుల్లో చేరినట్లు తెలిపారు.

## 3 నెలలుగా మాకు నిత్యవసర సరుకులు అందడంలేదు..!

**- అధికారులకు ఎన్నిమార్లు పిర్యాదు చేసినా స్పందించడంలేదు**

**- విలేఖరుల ముందు వాపోయిన 7వ వార్డుకు చెందిన మహిళలు**



విలేఖరుల ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్న 7వ వార్డుకు చెందిన మహిళలు

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** ఇంటింటికీ రేషన్ పంపిణీ వాహనం రాకపోవడంతో తమ వార్డులో రేషన్‌కార్డు లబ్దిదారులకు గత మూడు నెలలుగా నిత్యవసర సరుకులు అందలేదని పట్టణంలోని 7వ వార్డుకు చెందిన మహిళలు వాపోయారు. సోమవారం పలువురు మహిళలు మండల తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని తమ గోడును అధికారుల ముందు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్బంగా వారు విలేఖరులతో మాట్లాడుతూ ఇంటింటికీ రేషన్ పంపిణీ చేసే వాహనం కాలనీలోకి రావడంలేదని నేరుగా ఎఫ్‌పీ షాపుకు వెళితే అక్కడ మీకు సరుకులు ఇవ్వమని డీలర్ అంటున్నారని వాపోయారు. ఈ విషయమై ఇదివరకే అనేకమార్లు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు తెలియజేసినా వారు సరిగ్గా స్పందించడం లేదన్నారు. తామందరం రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు చెందిన పేదలమని మేమందరం రేషన్ బియ్యాన్నే తింటున్నామని 3 నెలలుగా బియ్యం, ఇతరత్రా సరుకులు అందక ఇతరుల నుండి కిలో రేషన్ బియ్యాన్ని 10 రూపాయలు చొప్పున కొనాల్సి వస్తోందని వాపోయారు.

## అధికారుల తీరు మారదే..!!

**- ప్రజా సమస్య పరిష్కార వేదిక 'స్పందన'పట్ల అదే నిర్లక్ష్యం**

**- నాలుగు శాఖల అధికారులు, సిబ్బంది మాత్రమే హాజరు**



ఉదయం 11 గంటల సమయంలో స్పందనలో కేవలం నలుగురు మాత్రమే ఉన్న దృశ్యం

**ఉరవకొండ జూన్ 5 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'స ్పందన' కార్యక్రమంపట్ల అధికారుల తీరు మాత్రం మారడంలేదు. అన్ని శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులందరూ తప్పకుండా హాజరై సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వం కచ్చితమైన ఆదేశాలిచ్చినా ఉరవకొండ మండలంలో మాత్రం కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతుండటం విమర్శలకు తావిస్తోంది. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఉదయం 11 గంటల సమయంలో కేవలం నాలుగు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. హార్టికల్చర్ అధికారి నీలకంతయ్య, మండల వ్యవసాయాధికారి శుభకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుపాల్‌బాయి, వైసీపీ సీసీ మాత్రమే హాజరయ్యారు. గంట తరువాత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా కార్యక్రమానికి వచ్చారు. మిగిలిన శాఖల అధికారులు మాత్రం కార్యక్రమానికి హాజరుకాలేదు. దీంతో తమ సమస్యలు చెప్పుకోవడానికిగాను స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలు అక్కడ ఆయా శాఖల అధికారులు లేకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చింది. ఇదిలా వుండగా స్పందన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ కూడా పనిచేయకపోవడం కొసమెరుపు.

## చెట్ల పెంపకంపై మక్కువ చూపండి- ఎమ్మెల్యే వెంకటేష్



విశ్వ పరిసర దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

**పావగడ, జూన్ 05 ప్రభాతవార్త :** నేడు చెట్ల పెంపకంపై ప్రతి ఒక్కరూ శ్రద్ద చూపాలని చెట్లను పెంచి వాతావరణ కాలుష్య నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారంవిశ్వపరిసర దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాతావరణ కాలుష్యంతో ప్రజలు అనేక రోగాల భారిన పడుతున్నారనిచెట్లను అధికంగా పెంచి కాలుష్య నిర్మూలన చేయాలన్నారు. ఈసందర్భంగా పట్టణసమీపంలో ఏర్పాటుచేసిన ఉద్యానవనంలో చెట్లనునాటారు. ఈసందర్భంగా అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు చిత్తశుద్ధితో కృషి - ఎమ్మెల్యే



వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాభివృద్ధికి వారి సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి రవినాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జగనన్న విద్యాకానుక పంపిణీని పురస్కరించుకుని వాహనాలను జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అంగ్లమాధ్యమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. నాడు - నేడు పనుల ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. గుత్తి మండల వ్యాప్తంగా 78 పాఠశాలల్లో 8928 మంది విద్యార్థులకు 7 రకాల వస్తువులను జగనన్న విద్యాకానుక ద్వారా ఉచితంగా అందచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌పిటిసి రాధికాయాదవ్, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ మహబూబ్‌బాషా, హెచ్‌ఎం ఉషారాణి, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కేబీఎన్ మెడికల్ స్టోర్‌పై చర్యలు తీసుకోండి..!

**- మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా**

**- నకిలీ బీ-ఫార్మసీ సర్టిఫికేట్‌తో నడుపుతున్నారని ఆరోపణ**

**- మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోవడంలేదని ఆరోపణ**



మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

**ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** పట్టణంలోని వైఎస్ ఆర్ సర్కిల్‌లోగల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేబీఎన్ మెడికల్ స్టోర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. కార్యాలయ ప్రధాన ద్వారం మూయించి బైటాయించిన ఆందోళనకారులు మెడికల్ స్టోర్‌కు వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్బంగా పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ నకిలీ బీఫార్మసీ సర్టిఫికేట్‌తో మెడికల్ స్టోర్ నిర్వహిస్తున్నారన్న విమర్శలుండగా పక్క మండలంలో పనిచేసే ప్రభుత్వ వైద్యుడితో అనధికారిక క్లీనిక్ సైతం నిర్వహిస్తున్నారన్నారు. ఎలాంటి అనుభవంలేని వ్యక్తులు మెడికల్ స్టోర్‌లో సేల్స్‌మెన్లుగా ఉంటూ ఏ మాత్రలు పడితే ఆ మాత్రలు ఇస్తూ రోగుల జీవితాలతో ఆడుకొంటున్నారన్నారు. అంతేకాకుండా నాశిరకం మందులను అధిక ధరలకు విక్రయించి ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకొంటున్నారని వాపోయారు. అనధికారికంగా నిర్వహిస్తున్న క్లీనిక్‌లో డాక్టర్ అందుబాటులో లేని సమయంలో ఎలాంటి అనుభవంలేని మెడికల్ స్టోర్ నిర్వాహకులే మిడిమిడి జ్ఞానంతో రోగులకు చికిత్సను సైతం అందిస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని తాము ఫార్మసీ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకెళితే ఆయన మామూళ్లకు అలవాటుపడి స్పందించడంలేదని ఆరోపించారు. కేబీఎన్ మెడికల్ స్టోర్‌పై సంబంధితశాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి ప్రజారోగ్యంతో వ్యాపారాన్ని అరికట్టకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సయ్యద్ షాబుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బి.మురళీ, వి.వీరాంజినేయులు, కె.సిద్దప్ప, కె.వెంకటేశులు, జి.శీనప్ప, బి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న సచివాలయ సిబ్బంది

**అగళి, జూన్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌డి హళ్లి, బ్యాడిగెర సచివాలయాల్లో పంచాయితీ కార్యదర్శి ఫణిరాజు సిబ్బందితో పాటు వాలెంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించి వాతావరణాన్ని సమతుల్యంగా ఉంచుతామని ఎలాంటి పొల్యూషన్ లేకుండా సమిష్టిగా పర్యవరణ అభివృద్దికి కృషి చేస్తామని ఈ సందర్బంగా కార్యదర్శి ఫణిరాజు తెలిపారు.

## కంటి వైద్యశిబిరానికి స్పందన

**అగళి, జూన్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. బెంగుళూరు శంకర్ ఆసుపత్రి సహకారంతో మండల కేంద్రంలో 150 మందికి గతంలో కంటి పరీక్షలు చేయగా అందులో ఆపరేషన్‌కు ఎంపికైన వారిని బస్సు ద్వారా బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలను కూడా పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతంలో శంకర్ ఆసుపత్రి వారు ఇలాంటి ఉచిత శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషదాయకమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి



క్రీడాదుస్తులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా యువతలో దాగివున్న క్రీడానైపుణ్యత వెలికి తీసి వారి ప్రతిభ మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం ఆర్డీటి మరియు ఎడిసిఎలు సంయుక్తంగా నిర్వహిస్తున్న అనంతపురం సీనియర్ లీగ్‌క్రీడాపోటీల సందర్బంగా క్రీడాకారులకు దుస్తులు, పరికరాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అనంత రైజింగ్‌స్టార్స్, కొగటం వారియర్స్, శరవణ స్లగ్గర్స్, స్పార్టన్ జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీల ద్వారా యువతలో నైపుణ్యత పెంపుకు ఉపకరిస్తాయన్నారు. ఈ కార్య క్రమంలో శ్రీనివాసబాబు, శివప్రసాద్, కుమార్, మహేశ్వర్, భార్గవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త :** గుత్తి మండల టిడిపి ఇన్‌చార్జ్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హరినాథ్‌గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర వ్హించారు. ఈ సందర్బంగా స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో జరిగిన కార క్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్లు రవిగౌడ్, బద్రివలి, టౌన్‌బ్యాంకు అధ్యక్షులు జిలాన్, మాజీ ఎంపిపి వీరేష్, మాజీ మార్కెట్‌యార్డ్‌చైర్మన్ శ్రీనివాసయాదవ్, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దిల్కా శీనా, క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌చౌదరి, వీరన్నగౌడ్, కిట్టా, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

**- ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్**



రైతులకు వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేష్

**పావగడ, జూన్ 5 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని, స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ తాలూకా వ్యవసాయ అధికారులకు సూచించారు. సోమవారం ఆర్‌ఎంసి యార్డులో రైతులకు వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతుల సమస్యల పట్ల అధికారులు స్పందించాలన్నారు. లేదంటే సహించేది లేదని కఠినంగా హెచ్చరించారు. రైతు సమస్యలపైన కూడా అసెంబ్లీలో మాట్లాడుతానన్నారు. బిల్లులు లేకుండా ఏ దుకాణంలో అయినా రసాయనిక ఎరువులు కొనవద్దని వాటిపైన ఉన్న ధరలకే కొనాలని అధిక ధరలు చెల్లించి ఎరువులను కొనవద్దని రైతులకు సూచించారు. వేరుశనగ విత్తన కాయలను ఇంకా తక్కువ ధరకు విక్రయించేలా వ్యవసాయ శాఖ మంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కె6 రకం జనరల్ రైతులకు 30 కెజిల ప్యాకెట్ 2310 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 30 కెజీల పాకెట్ 2085 రూపాయలకు, టీఎంవి 2 రకం జనరల్ రైతులకు 30 కెజిల పాకెట్ 2235 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 30 కెజిల పాకెట్ 2025 రూపాయలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా వ్యవసాయ అధికారి విజయమూర్తి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్‌బాబు, కౌన్సిలర్ రవి, ఎగువపల్లి నాని, రైతు సంఘం నాయకులు నర్సింహారెడ్డి, పూజారప్ప, కృష్ణారావ్ పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం

**పెనుకొండ, జూన్ 5 ప్రభాతవార్త :** పెనుకొండ సెబ్ స్టేషన్ పరిధిలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వివిధ వాహనాలను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు సెబ్‌సిఐ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు శాఖ పరమైన చర్యలనంతరం పుట్టపర్తి సెబ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఈ నె 07వ తేదీన వేలం నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీతోపాటుగా నిర్ణయించిన ధరావత్తు రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చు అన్నారు. ఇతర వివరాలకు పెనుకొండ సెబ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## పూలపల్లిలో వైద్య శిభిరం



వైద్యం చేస్తున్న డాక్టర్ శివానంద

**అగళి, జూన్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు డా.శివానంద తెలిపారు. 104 ద్వారా గ్రామంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసి గర్భిణీలకు బిపి పరీక్షలు చేయడంతోపాటు షుగర్, హైట్, వెయిట్ పరీక్షలు చేయడంతోపాటు సాధారణంగా జలుబు, జ్వరం, దగ్గులాంటి జబ్బులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ శివానంద తెలిపారు. అదే విధంగా వడదెబ్బ, పాముకాటు, తేలుకాటు, కుక్క కాటులపై అవగాహన కల్పించడం తోపాటు, ఆసుపత్రుల్లో ప్రసవాల గురించి అవగాహన కల్పించారు. వీరి వెంట హెచ్‌వి సుందరయ్య, సుబ్బయ్య, గంగిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పి లలిత, లత, అనసూయ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



పరిశీలిస్తున్న ఎస్ఐ

**రొద్దం, జూన్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రముకు సమీపములో ఉన్న ఆర్ మరువపల్లి దగ్గర ఒకరు మృతి చెంది సంఘటన చోటు చేసు ఉంది, వివరాల్లోకి వెళితే మండలంలోని ఆర్ మరువపలికలలోని పునుగొండ, పావగడ ప్రధాన రహదారిలో స్థానిక మహాత్మ జ్యోతిరావు బారులే పాఠశాల వద్ద ఈ ఘటన నెలకోంది, రొద్దం నూతన ఎస్సీ కాలనికి చెందన గోవిందు అను అతను పావగడ వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తు అదుపు తప్పి ముందర ఉన్న కాంపౌండ్ వాల్‌కు డీ కోట్టడంతో తలకు తీవ్రంగా తగలడంతో అక్కడికి అక్కడే మృతి చెందినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నాగస్వామి హుటాహుటిన అక్కడికి చేరుకోని పరిశీలించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది అతన్ని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. దింతో విషయాన్ని కుటుంబ ఔభ్యులకు తెలియజేశారు

## ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో డయేరియాపై అవగాహన



డయేరియాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**రొద్దం, జూన్ 5, ప్రభాతవార్త:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఎం.జగదీష్ బాబు నేటి నుండి 17-06-23 వరకు జరగబోవు ఇంటెన్సిఫైడ్ డయేరియా కంట్రోల్ ఫోర్ట్ నైట్(ఐడిసీఎఫ్) కార్యక్రమంలో భాగంగా ఈ క్రింది పనులు తప్పని సరిగా చేయవలెను లని తెలియజేయడం జరిగింది. ఆశా కార్యకర్త తన పరిధిలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు డిస్ట్రిబ్యూట్ చేయవలెను. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు మరియు అంగన్వాడి సెంటర్ నందు తప్పని సరిగా ఓఆర్‌యస్, జింక్ కార్నర్ ఏర్పాటు చేయవలెను. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నందు మరియు అంగన్వాడి సెంటర్ నందు తగిన మోతాదులో ఓఆర్‌యస్ ప్యాకెట్లు మరియు జింక్ అందుబాటులో ఉండేలా చూసుకోవలెను. డయేరియా వ్యాది వచ్చిన పిల్లలకు తప్పని సరిగా 14 రోజులపాటు జింక్ అందించవలును. రెండు, మూడు రోజులకు తగ్గిపోయిన కూడా జింక్ మాత్రం 14 రోజులపాటు తప్పనిసరిగా వేయవలెను.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 5, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీకృష్ణ దేవరాయ జూనియర్ కళాశాల, ఎన్పివియం డిగ్రీ కళాశాలల్లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ పాటలు అజాద్, రఘునాథరెడ్డి, బాలమోహన్‌అ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల, వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ జీవకోటి మనుగడకు పాటు పడాలని పర్యావరణాన్నియనవ కాపడగలిగితే జీవించడానికి మనకు కావలసిన వనరులను పర్యావరుణం సమకూరుస్తుందని మొక్కలను నాగడం, చెట్లను రక్షించడం ప్లాటిక్ వాడకాన్నితగ్గించడం వివిధ కాలుష్యాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. ఆరోగ్యకతమైన ఆహారాన్ని, నీటిని వినియోగించడం వలన జబ్బులను రానీయకుండా చేయవయ్యునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కవిత, లక్ష్మి, శంకర్, నౌరీన్, నాగశ్వేత మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ బాధ్యతల స్వీకరణ

**విడపనకల్లు, జూన్ 5 ప్రభాతవార్త :** మండల నూతన తహశీల్దార్‌గా బి.ఈరమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బ్రహ్మయ్య గుమ్మఘట్ట మండలానికి బదిలీ అయ్యారు. పెద్దవడుగూరు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న బి.ఈరమ్మను విడపనకల్లు మండల తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఈ సందర్బంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సిబ్బంది తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు అందుబాటులో వుండి ప్రజా సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ పేర్కొన్నారు. నూతన తహశీల్దార్‌కు రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు.

## అంబేద్కర్‌కాలనీలో తాగునీటి కటకట

**విడపనకల్లు, జూన్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో 8 రోజులుగా పంచాయతీ కొళాయిల ద్వారా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి ఫోన్ చేయగా వారు ఈ రోజు రేపు ఎల్లుండి నీరు వదులుతామంటూ వేరే కాలనీల నుండి వత్తిడి వస్తోందంటూ సమాధానం చెబుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో తాగడానికి చుక్కనీరు లేని పరిస్థితి తలెత్తింది. దాదాపు 80 కుటుంబాలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తుల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

**విడవనకల్లు, జూన్ 5 ప్రభాతవార్త :** మండలంలోని కడదరబెంచి గ్రామంలో విద్యుత్ సమస్యలు వున్నాయని రైతులు చెప్పినా విద్యుత్ అధికారులు వట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యుత్‌శాఖ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని మాళాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తులు ధర్నా చేశారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచు కె.ధనలక్ష్మి, గ్రామస్తులు మాట్లాడుతూ ఆదివారం గ్రామంలోని ఎస్‌సి కాలనీలో విద్యుత్ తీగ తెగిపడడంతో విద్యుత్ తీగ తగిలి ఎద్దు మృతి చెందిందని అయితే ఈ విషయాన్ని గ్రామ లైన్‌మెన్ మహబూబ్‌బాషకు సమాచారం ఇవ్వగా ఆయన నాకు సంబంధం లేదంటూ ఫోన్ కట్ చేశాడని అలాగే జూనియర్ లైన్‌మెన్ తిప్పేస్వామికి సమాచారం ఇవ్వడంతో ఆయన కూడా స్పందించలేదన్నారు. ఈ విషయంపై పలుమార్లు సర్పంచు విద్యుత్‌శాఖ ఎఇ సత్యం దృష్టికి తీసుకువచ్చినప్పటికి ఆయన కూడా స్పందించకపోవడంతో వారు సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గ్రామస్తులతో ధర్నా నిర్వహించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలు అధికంగా వున్నాయని వాటికి సంబంధించి లైన్‌మెన్, జెఎల్‌ఎం తమ గ్రామంలోకి సరిగా రావడంలేదని విద్యుత్ తీగలు నేలను తాకుతున్నా కూడా వారు స్పందించకుండా నిర్లక్ష్యదోరణితో మాట్లాడుతున్నట్లు ఎఇ దృష్టికి తీసుకొచ్చారు. వారం రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తామని విద్యుత్‌షాక్‌తగిలి మృతిచెందినఎద్దు రైతుద్వారా అర్జీస్వీకరించి ఉన్నతాధికారులదృష్టికి తీసుకెళతామని రైతుకు న్యాయం జరిగేలా చేస్తామని హామి ఇవ్వడంతో ధర్నావిరమించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు రామాంజినేయులు, చిన్నపెద్దయ్య, సురేష్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు బనాయించిన వారిపై చర్యలు తీసుకోండి

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మంజునాథ్**



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మంజునాథ్

**గుడిబండ, జూన్ 5 ప్రభాతవార్త :** మడకశిర పట్టణ కేంద్రంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలోనాపై అక్రమ కేసులు బనాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మడకశిర పట్టణంలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల అనంతరం స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, మడకశిర ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామిను, నన్ను మీడియా సమావేశం ద్వారా విమర్శించారని దానికి ప్రతిస్పందిస్తూరాజకీయంగా మీడియా సమావేశం ద్వారా సమాధానమిచ్చారు. అంతేకాని నాపై గుడిబండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరును నేను ఎక్కడా ప్రస్తావించలేదని కావున ప్రాథమిక విచారణ జరిపించి నాపై తప్పుడు కేసు బనాయించిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును కోరామని తెలిపారు.

## అనాథ మహిళ మృతదేహానికి అంత్యక్రియలు చేసిన పోలీసులు



మృతి చెందిన అనాథ మహిళ(ఫైల్ ఫోటో) మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**గోరంట్ల, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పులేరు రోడ్డులో గత 8ఎళ్లగా గుడిసెలో నివాసం ఉంటూ సంచాల జీవితం గడుపుతున్న కుటుంబంలోని అనాథ మహిళ అనారోగ్యంలో సోమవారం మృతా చెందగా అంత్యక్రియలు చేయడానికి ఎవరు ముందుకు రాని సందర్బంలో అక్కడే నివసిస్తున్న సంచారా వసూలు 100కు కాల్ చేసి సమాచారం అందించగా సిఐ సుబ్బరాయుడు ఆతేశాల మేరకు ఎస్ఐ ఇక్బాల్ చోరవ తీసుకోని పృఆయితీ సిబ్బందితో కలసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ సర్పంచ్ సరోజ నాగే నాయక్, పంచాయితీ అధికారులు సంప్రదించి, పంచాయితీ సిబ్బందితో అనాథ మహిళకు అంత్యక్రియలు జరిపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయాతీ సిబ్బంది, ఎస్ఐ ఇక్బాల్, కానిస్టేబుళ్ల సిద్దు, నారాయణ స్వామి, హోమ్ గార్డ్ నాగబూషన్ తదితరులు అంత్యక్రియలు నిర్వహించారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన పూర్వపు విద్యార్థులు



ఆలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న పూర్వపు విద్యార్థులు

**గోరంట్ల, జూన్ 5, ప్రభాతవార్త:** పట్టణంలో పులేరు రోడ్డులో ఈడిగ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రెణుక ఎల్లమ్మ దేవి ఆలయం నిర్మాణం నిమిత్తం ఈడిగ గౌడ సంఘం సభ్యులలో ఒకరైన ఈ.రామ కృష్ణ ఉపాధ్యాయుడు చిన్ననాటి మిత్రులైన 1986-1987 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన మిత్ర బృదం కె.ప్రభాకర్‌రెడ్డి, ఎం.ఎస్.శ్రీనాథ్, డి.ఆర్.మురళి, కొర్నిపల్లి వెంకటేష్, కెబి.శ్రీనివాసులు, కే.రణదీర్‌రెడ్డి, యూఎస్ఎ,జి.జగదీష్ యూఎస్ఎ,డి.చంద్రశేఖర్ హైదరాబాద్ మిత్రులందరు సంయుక్తంగా కలసి సోమవారం ఈడిగ గౌడ సంఘం సభ్యులకు రూ.ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళిన్ని అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విరాళం అందజేసిన వారికి, వారి కుటుంబసభ్యులకు శ్రీ రెణుక ఎల్లమ్మ దేవి కురుణాకటాక్షాలు ఎల్లవేళలా ప్రసాదించాలని ఈడిగ గౌడ సంఘం తరుపున మనసారా కోరుకుంటున్నామని తెలిపారు.

05ATP05_05ATP05.qxd 06-06-2023 AM 12:21 Page 1



## కార్మికుల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి



వినతిపత్రం అందచేస్తున్న సిఐటియు నాయకులు

ఓబుళదేవరచెరువు, జూన్ 5, ప్రభాతవార్త : స్వచ్ఛ భారత్, క్లాప్ మిత్రల పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు తహశీల్దార్ కారా ్యలయం ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు, వివి రమణలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. కాగా ప్రభుత్వం గత కొద్ది నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు వీదినపడ్డారన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి పెండింగ్ వేతనాలను వారి ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా కార్మికులకు గుర్తింపు కార్డులు, యూనిఫాం, మెటీరియల్‌తో పాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. పై సమస్యలను సత్వరం పరిష్కరించాలని లేనిచో కార్మికులను సంఘితం చేసుకుని ఆందోళనా కార్యక్రమాల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వితని పత్రాన్ని ఈఓఆర్డీ రాజశేఖర్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు నిర్మల, రమణమ్మ, రామలక్ష్మమ్మ, సాలెమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో - లారీ ఢీ - ఒకరు మృతి



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయ్యి అక్కడిక్కడే మృతి చెందిన జ్యోతికుమార్

నల్లచెరువు, జూన్ 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏపిమోడల్ స్కూల్ సమీపంలో బొలెరో వాహనం లారీ ఢీ కొనడంతో జ్యోతి కుమార్ (33) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ షేక్షావలి, ప్రసాద్‌నాయక్‌లు తమ సిబందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంకు గల కారణాలు గురించి విఛారించడం జరిగింది. ఏఎస్సై షేక్షావలి తెలిపిన వివరాల మేరకు మృ తుడు తమిళనాడుకు రాష్ట్రానికి చెందిన ధర్మపురి జిల్లా కరుమమలై గ్రామంకు చెందిన జ్యోతికుమార్‌గా గుర్తించడం జరిగింది. మృతుడు జ్యోతికుమార్ తమ స్వగ్రామం నుండి డ్రైవర్ ప్రభాకర్‌తో కలిసి అనంపురం తమ సొంత చిప్స్ వ్యాపారం ట్రాన్స్‌పోర్ట్ కోసం వస్తుండగా తమిళనాడు నుండి తనకల్లు వరకు డ్రైవర్ ప్రభాకర్ డ్రైవింగ్ చేసు ్తండంతో తనకల్లులో టీ త్రాగి మృతుడు జ్యోతిరావు డ్రైవింగ్ చేస్తుండగా నల్లచెరువు సమీపంలోని ఏపి మోడల్ స్కూల్ దగ్గర లారీ ఢీ కొనడతంతో ప్రమాదం జరిగిందని ఏఎస్సై తెలిపారు. మృతుడిని పోస్టుమార్టమ్ నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్సై తెలిపారు .

## మండల బిజెపి అధ్యక్షునిపై దాడి
### -తలుపుల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మండలకేంద్రం ప్రకాష్‌నగర్‌కు చెందిన శ్రీనివాసులును పార్టీ కార్యక్రమాలలో పాల్గొనలేదని బిజెపి పార్టీ నుంచి నెల రోజుల క్రితం తొలగించడమైనది. ఆ ఉద్దేశంతో నేడు తనపై దాడికి పాల్పడినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మండల బిజెపి అధ్యక్షుడు గుడిశె ఆదినారాయణ తెలిపారు. పనిమీద ప్రకాషనగర్‌లోకి వెళ్ళగా నన్ను పార్టీ నుంచి తొలగించేటట్లు చేస్తావా అంటూ మా మేనమామ తలుపుల గంగాధర మీద ఎదురు తిరిగి మాట్లాడుతావా అంటూ తనపైకి రాళ్ళతో దాడికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. తనపై వారు ఎప్పుడైనా ధాడికిపాల్పడే అవకాశముందని తనకు ఏమి జరిగినా వారే బాధ్యుతలవుతారని స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి రూ.50 వేలు విరాళం


విరాళం అందచేస్తున్న దృశ్యం

అమడగూరు, జూన్ 5 ప్రభాతవార్త
మండలంలోని మహమ్మదా బాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి కదిరి శ్రీసాయి ఆగ్రోస్ లిమిటెడ్ యాజమాన్యం ప్రతాప్‌రెడ్డి ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతికి 50 వేల రూపా యల విరాళాన్ని సోమవారం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమం భవన నిర్మాణానికి మా వంతుగా మరికొంత మంది చేయూతనిచ్చే విధంగా ఇతరులకు తెలియచేసి తగినంత ఆర్థిక సాయం అందచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దుల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా అందచేత


మృతుని భార్యకు నగదు సాయం అందచేస్తున్న వైసిపి నాయకులు

ఓబుళదేవరచెరువు, జూన్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని తంగేడుకుంట సచివాలయ పరిధి లింగాలవారిపల్లి గ్రామానికి చెందిన మద్దుల నరసింహమూర్తి అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందాడు. కాగా స్థానిక సర్పంచ్ అబిదాభానురఫీ, ఉపసర్పంచ్ నాగభూషణ, వార్డు సభ్యులు రమేష్; కార్యదర్శి మహమ్మద్‌రఫీ, వెల్ఫేర్ అసిస్టెంట్ నిరంజన్‌కుమార్, వాలంటీర్ ఆదినారాయణ, స్థానిక నాయకుల మెడికల్‌స్టోర్ శ్రీనివాసరెడ్డి, మనోహర్‌రెడ్డి, నరసింహరెడ్డి, ఓబుళరెడ్డి, రామశంకర్‌లు సోమవారం మృతి చెందిన నరసింహమూర్తి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయంగా రూ 10 వేలు అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరం అని ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. వైఎస్సార్‌సిపి పార్టీ, తాము అండగా ఉంటామని అధైర్యపడకండి అని ధైర్యం చెప్పారు.

## వ్యవసాయ పొలాల్లోకి దారి చూపాలంటూ దళితులు వినతి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత రైతులు

నల్లమాడ, జూన్ 05 ప్రభాతవార్త,
తమ పొలాల్లోకి వెళ్లడానికి దారి చూపాలంటూ మండల కేంద్రంలోని దళివాడకు చెందిన పలువురు రైతులు సోమవారం స్పందనలో తహశీల్దార్ దేవేంద్రనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నుంచి మా పొలాలకు వ్యవసాయం చేసుకోవడాని కొర్లకుంట సమీపంలో ఉన్న దారిలో మా పొలాల్లోకి వెళ్ళి పంటలు సాగు చేయడం జరుగుతుందన్నారు. అయితే కొంత మంది అగ్రవర్ణాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ పొలాలకు దారి లేకుండా చేశారని, దీంతో పొలాల్లో వెళ్లి పంటసాగు చేయడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి స్పందించి తమ వ్యవసాయ పొలాల్లోకి దారి చూపాలని వారు కోరారు. స్పందించిన తహశీల్దార్ దేవేంద్రనాయక్ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గిరాముడు, శ్రీరాములు, పెద్దప్పయ్య, ఎన్‌సీ నరసింహులు, నాగభూషణం, లక్ష్మన్నలు ఉన్నారు.

## పర్యావరణానికి పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి
### - పిలుపునిచ్చిన గ్రీన్ భారత్ ఫౌండేషన్ సభ్యులు


మొక్కలు నాటుతున్న గ్రీన్ భారత్ ఫౌండేషన్ సభ్యులు

ఓబుళదేవరచెరువు, జూన్ 5, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని గ్రీన్ భారత్ ఫౌండేషన్ సభ్యులు పిలుపు నిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సోమవారం దాదిరెడ్డిపల్లిలో వెలసిని అక్కదేవతల ఆలయం వద్ద ఫౌండర్ అండ్ ఛైర్మెన్ సుకుమార్‌గుప్తా, సలహాదారులు మిలటరీ ఆదినారాయణ, అగ్రికల్చర్ కన్సల్టెన్సీ డైరెక్టర్ శ్రీరాములు, ఖాన్ బ్రదర్స్, మల్లెల రమేష్; ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి, గౌనిపల్లి రాజేష్; ఫారెస్ట్ అధికారులు, పూజారి వెంకటేషులు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరో హరితవిప్లవంపై పోరాటం చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఊరూరా విలేజ్ గ్రీన్‌బెల్ట్‌లు ఏర్పాటు చేసి సమస్త జీవరాసులకు ప్రాణ వాయువు అందించుట మా గ్రీన్ భారత్ లక్ష్యం అన్నారు.

## ఉచిత కంటి పరీక్ష వినియోగ కేంద్రానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

గార్లదిన్నె, జూన్ 5 ప్రభాతవార్త
గార్లదిన్నె మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వై.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శాంతారాం మెడికల్‌కాలేజ్ వారిచే మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఉ చిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామీణ ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తన పుట్టినరోజు కార్యక్రమాలను ఇలాంటి సేవా కార్యక్రమాలు ఉపయోగించుకుంటే పలువురికి మనము సేవ చేసిన వారం అవుతాం అని అందులో భాగంగానే ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరికీ ఉచిత కంటి వైద్యశిభిరాన్ని వినియోగించుకోవడం ఎంత సంతోషకరమైన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె సర్పంచు సుబ్బమ్మ, వైస్ సర్పంచు షేక్షావలి, అట్టే శ్రీనివాసులు, వార్డు మెంబర్ ధనుంజయ నాయుడు, అట్టే శ్రీనివాసులు, కల్లూరు చీమల నివాస్, లాడిన్ ఎగువపల్లి సింగరయ్య, భాషా, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జర "భద్రం" - ఆదమరిస్తే అదోగతే


పాఠశాల ముందు ఫుట్‌పాత్‌పై వెలసిన హోటళ్లు

ముదిగుబ్బ, జూన్ 5 ప్రభాతవార్త
మండల కేంద్రమైన ముదిగుబ్బలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో వున్నటువంటి పాఠశాలల ముందు రోడ్డుకు అడ్డుగా హోటళ్లు, దుకాణాలు వెలిశాయి. నిత్యం రద్దీగా వుండే ముదిగుబ్బ - పుట్టపర్తిరోడ్డులో జెడ్‌పిహెచ్‌ఎస్ బాలురు, బాలికల పాఠశాలల ముందు పాఠశాల ప్రహరీగోడకు ఆనుకుని దుకాణాలు, హోటళ్ల ఏర్పాటు చేయడ ంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వివరాలు ఇలా వున్నాయి. పాఠశాలల ముందు ముదిగుబ్బ - కొత్తచెరువు రోడ్డు ముందు వున్న ఇరుకురోడ్డులో పాఠశాలకు ముందు అటు ఇటు స్థానిక నాయకుల అనుచరులు, పాఠశాలలో పనిచేసు ్తన్న కొందరు ఉపాధ్యాయులకు అనుకూలమైన వ్యక్తులు అక్కడ దుకాణాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు స్కూల్ వదిలిన వెంటనే బయటకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు బయటకు వచ్చినవెంటనే అక్కడ ఫుట్‌పాత్ రోడ్డు లేకపోవడంతో స్కూల్ ప్రహరీగోడ దాటగానే రోడ్డుపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎటువైపు నుండి ఏ ఆపద వస్తుందో తెలియని విద్యార్థులు రహదారిలో అడుగు పెట్టాలంటే భయపడుతున్నారు. గతంలో ఈ పాఠశాలల ఆవరణలో ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. అప్పటి అధికారులు పాఠశాలల ముందు వున్న దుకాణాలను తీసివేయించారు. అయితే ప్రస్తుతం కొంతమంది నాయకుల ప్రోద్బలంతో తిరిగి దుకాణాలు తెరుచుకోవడం ఆ దుకాణాల బోర్డులు ఫుట్‌పాత్‌పై కాకుండా తారురోడ్డుపై పెట్టడం వల్ల విద్యార్థులు నడిచేదానికి దారి లేక ప్రమాదాలకు గురవుతున్నారు. అక్కడే ఎంఆర్‌సి భవనం వుండి కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్ ్హం. ఈ నెల 12న పాఠశాలలు తెరుచుకోనున్నాయి. విద్యార్థులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా పాఠశాలకు వెళ్లడానికి ఫుట్‌పాత్ రహదారులను విద్యార్థులకు అనుకూలంగా వుండేలా పాఠశాల ఆవరణలో వెలసిన దుకాణాలు తీసివేయించి విద్యార్థులకు ప్రాణహాని కలగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. చేయి కాలిన తరువాత ఆకు పట్టుకున్న చందంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత ్తగా రెండు పాఠశాలల ముందు వెలసిన దుకాణాలు తొలగించి విద్యార్థులను ప్రమాదాల నుండి కాపాడాల్సిన బాధ్యత అధికారులపై వుంతైనా వుంది.

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట సిపిఐ నాయకుల ధర్నా


సబ్‌రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలను వ్యతిరేకిస్తూ సిపిఐ తాడిపత్రి నియోజకవర్గం సహాయ కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, రైతు సంఘం సీనియర్ నాయకులు శ్రీరాములు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువను పెంచి రిజిస్ట్రేషన్ చార్జీలను విపరీతంగా పెంచి నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం మోపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నింపుకోవడం కోసం ప్రజల నెత్తిన ఈ భారం మోపడం సమంజసంకాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన భూముల విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించే వరకు సిపిఐ పార్టీ ఆధ ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సబ్‌రిజిస్ట్రార్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డె రాముడు, గరిగె శివన్న, బండారు రాఘవ, చందన సూరప్ప, రంగనాయకులు, సుధాకర్, శ్రీనివాసరావు, రాజశేఖర్, సుంకిరెడ్డి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## హజ్‌యాత్రకు వెళుతున్న వ్యక్తిని సత్కరించిన ఫయాజ్‌బాష


హజ్‌యాత్రకు వెళుతున్న వ్యక్తితో ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జూన్ 5 ప్రభాతవార్త
హజ్‌యాత్రకు వెళుతున్న జబీల్ అనే వ్యక్తిని తాడిపత్రి పట్టణంలోని అబుల్‌కలాంఆజాద్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం వైసి పి నాయకులు, ఫయాజ్ బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష సత్కరించారు. ముందుగా ఏర్పాటు చేసిన విందులో ఫయాజ్‌బాష పాల్గొని అనంతరం జబీల్‌ను శాలువా, పూలమాలతో సత్కరించారు.

## ప్రతి ఇంటికి నీటి కొళాయి - సర్పంచు సంజీవరాయుడు


జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి కొళాయిలో భాగంగా పనులు చురుగ్గా సాగుతున్నట్లు సర్పంచు సంజీవరాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందిస్తున్న బృహత్తర పథకం జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా తూట్రాళ్లపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో తొలివిడతగా 25 కొళాయిలు మంజూరు చేసి అనంతరం కొళాయిలను అమర్చినట్లు సర్పంచు తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై ర్యాలీ


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

యల్లనూరు, జూన్ 5 ప్రభాతవార్త
ప్రపంచ పర్యావరణాన్ని పుర స్కరించుకుని తిమ్మంపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చెట్లే ప్రగతికి మెట్లు, చెట్లను నాటండి పర్యావరణం కాపాడండి చెట్లను నరకవద్దు చెట్లను కాపాడుదాము మనందరం ఆనందంగా వుందామనే నినాదాలు చేశారు. అనంతరం పిహెచ్‌సి లో ఐసిడిఎఫ్ బ్యానర్లను విడుదల చేశారు. 0-5 సంవత్సరంలోపు పిల్లలు నీళ్ల వీరేచనాల ద్వారా ఎక్కువ చనిపోయే అవకాశం వుందని ఈ నెల 5 నుండి 17వతేదీ వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి 5 సంవత్స రాలలోపు పిల్లల ఇంటికి ఒఆర్‌ఎస్ ప్యాకెట్లను ఆశావర్కర్లను పంపిణీ చేస్తార న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒలు వీరనారాయణ, ధరమ్‌సింగ్, పిహెచ్‌ఎన్ దీనకుమారి, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఎఎన్‌ఎంలు, సిహెచ్‌ఒలు, ఎంపిహెచ్‌ఎ(ఎం), అంగన్‌వాడి టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అగాపే అనాధాశ్రమానికి నిత్యావసరసరుకులు పంపిణీ


ఆశ్రమానికి నిత్యావసరసరుకులు పంపిణీ చేసిన దృశ్యం

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కమల పాడు రోడ్డులోని రాఘవేంద్రకా లనీలో వున్న అగాపే అనాధాశ్ర మానికి సోమవారం కోనఉప్పల పాడు గ్రామానికి చెందిన బద్దెల శ్రీనివాసులు పది రోజులకు సరిపడా నిత్యావసరసరుకులు పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు సొలోమోన్ తెలి పారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు భార్య ఆదిలక్ష్మి, కుమారుడు ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం టూరిస్ట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక


గ్రంధి నాగరాజు

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 5 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా టూరిస్ట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అనంతపురం నగరంలోని కమలానగర్‌లో వున్న కార్యాలయంలో కార్యవర్గ సభ్యులు సమావేశమై నూతన అధ్యక్షునిగా గ్రంధి నాగరాజు, ఉపాధ్యక్షులుగా సుధీర్‌నాయుడు, సోమశేఖర్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా గ్రంధి ప్రసాద్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ అసోసియేషన్ బలోపేతానికి సభ్యులందరి సహాయ సహకారాలు తీసుకుని సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రామచంద్రారెడ్డి, ప్రభాకర్, గోపి, సువర్ణ, పరమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి
### -మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరిబాయి


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జూన్ 5 ప్రభాతవార్త
ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరి బాయి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి అశోక్‌పిల్లర్ వరకు మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి అనే నినాదంతో పర్యావరణ జీవనశైలి కోసం ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ వ్యాప ్తంగా జనాభాతో పాటు కాలుష్యం పెరుగుతూనే వుందన్నారు. దీంతో పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవమైన జూన్ 5న యుఎన్ఓ చర్యలు చేపడుతోందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ పరిష్కారాలపై దృష్టి పెట్టిందని మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిస్పల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వైద్యపరీక్షలు


వృద్ధురాలికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు సోమవారం ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా వృద్ధులకు బిపి, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, వైద్యసిబ్బంది సుమతీదేవి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

## పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, జూన్ 5 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి వారికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. పుల్లన్న తృతీయ వర్ధంతిని పురస్కరించుకుని చింతలాయలపల్లి గ్రామానికి చెందిన ధనాంజనేయులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కుటుంబసభ్యులు శేఖర్, నరసింహ, కుమారి, కమల, లక్ష్మీదేవి, నవీన్, కుమార్, సంతోష్, కుమార్, భువనేశ్వర్, హర్షవర్ధన్, వృద్ధులు పాల్గొన్నారు.

## జెడ్‌పిచైర్‌పర్సన్‌ను కలిసిన రాయలచెరువు గ్రామస్తులు


జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మను కలిసిన రాయలచెరువు గ్రామస్తులు

యాడికి, జూన్ 5 ప్రభాతవార్త
జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మను సోమవారం యాడికి మండలం రాయలచెరువు గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు వైకాపా నాయకులు నాగసుబ్బయ్య తెలిపారు. త్వరలో జరిగే తన కుమార్తె వివాహాన్ని పురస్కరించుకుని జెడ్‌పిచైర్‌పర్సన్ వివాహానికి ఆహ్వానించినట్లు అన్వర్‌బాష తెలిపారు.

## స్పందనలో 2 వినతులు


స్పందనలో పాల్గొన్న తహశీల్దార్, అధికారులు

యల్లనూరు, జూన్ 4 ప్రభాతవార్త
జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వ హించే స్పందనలో భూమి ఆన్‌లైన్ కోసం రెండు వినతులు వచ్చినట్లు తహశీల్దార్ సుమతి తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి తహశీల్దార్ శ్వేత, ఎంఇఒ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శంకర్, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హౌసింగ్ ఎఇ సుప్రజ, ఐకెపి ఏపిఎం ముత్యాలప్ప హాజరయ్యారు. మిగిలిన శాఖల అధికారులు గైర్హాజరయ్యారు.

